మాదిగలకు రెండు ఎంపీ స్థానాలను కేటాయించాలి

ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న గజ్జెల కాంతం, పిడమర్తి రవి

కవాడిగూడ, మార్చి 9: రాష్ట్రంలో మాదిగలకు రెండు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జెల కాంతం డిమాండ్ చేశారు. శనివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్‌స్థాయి మాదిగల సమ్మేళనం వాల్‌పోస్టర్‌ర్లను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గజ్జెల కాంతం మాట్లాడుతూ.. రిజర్వ్ స్థానాల్లో రెండు, ఒకటి జనరల్ స్థానంలో మాదిగలకు మూడు పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని అన్నారు. పిడమర్తి రవి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 17 పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి మాదిగ సమ్మేళనం ఈనెల 10 నుంచి ప్రారంభమవుతుందని అన్నారు. మొదటగా జహీరాబాద్ సమ్మేళనం ఉంటుందని, మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లతోపాటు రాష్ట్ర కేబినెట్‌లో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డ యాదన్న, దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మొగులయ్య, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేశ్‌మాదిగ, మాదిగ జేఏసీ గ్రేటర్ అధ్యక్షుడు నక్క మహేశ్, చింతయ్య, ధర్మేందర్, సంజీవ్, రాములు, విజయ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్య రక్షణకు టీకాలు

- 10 ఏండ్ల వరకు దశలవారీగా వేయించాల్సిందే
- సర్కార్ దవాఖానల్లో ఉచితంగానే పంపిణీ
- సకాలంలో వ్యాక్సినేషన్ వేస్తే 90శాతం వ్యాధులు దూరం

సిటీబ్యూరో, మార్చి 9 (నమస్తే తెలంగాణ): చిన్నారులకు పుట్టినప్పటి నుంచి 10ఏండ్ల వయస్సు వరకు ఇచ్చే రెగ్యులర్ టీకాలు వారి ఆరోగ్య రక్షణకు ఎంతగానో తోడ్పడతాయంటున్నారు వైద్యనిపుణులు. ముఖ్యంగా చిన్నపిల్లలకు అంటు వ్యాధులు, ఇతర భయంకర వ్యాధులు రాకుండా ముందస్తు టీకాలు వేయడం తప్పనిసరి అంటున్నారు పిల్లల వైద్యులు. పుట్టినప్పటి నుంచి 10 ఏండ్ల వయస్సు వరకు దశలవారీగా వారికి టీకాలు ఇప్పించాలని సూచిస్తున్నారు. అన్ని ప్రభుత్వ దవాఖానల్లో పూర్తి ఉచితంగా టీకాలు వేస్తారని నిలోఫర్ ఆర్ఎంఓ డాక్టర్ రమేశ్‌బాబు దాంపురి తెలిపారు. పిల్లల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఇటీవల ప్రభుత్వం పెంటా వ్యాక్సిన్‌ను కూడా ప్రవేశ పెట్టినట్లు ఆయన వివరించారు. ఐదు వ్యాక్సిన్ల సమూహాన్ని పెంటా వ్యాక్సిన్ అంటారు. అందులో డిప్టీరియా(డి), టెటనస్(టి), పెర్టసిస్(పీఏ), హెపటైటిస్-బి, హిబ్ అనే ఐదు రకాల వ్యాక్సిన్లు ఉంటాయన్నారు. ఈ పెంటా వ్యాక్సిన్ వేయడం వల్ల డిప్టీరియా వంటి భయంకర వ్యాధులతో పాటు కామెర్లు రాకుండా, పిల్లలకు గాలి, దుమ్ము తదితరాలతో ఏర్పడే తట్టు(అమ్మతల్లి) వంటి ఇన్ఫెక్షన్ల బారీ నుంచి రక్షణ ఇస్తాయన్నారు. సకాలంలో ఈ వ్యాక్సిన్ ఇప్పిస్తే పిల్లలకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఉంటారని పేర్కొన్నారు. కొంత మంది తల్లిదండ్రులు తమ చిన్నారులకు వ్యాక్సిన్లు వేయించడంలో అశ్రద్ధ చేయడం, నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని చెప్పారు. దీని వల్ల పిల్లలు వ్యాధులకు గురై తీవ్ర అనారోగ్యం పాలవుతున్నట్లు ఆయన తెలిపారు. సకాలంలో వ్యాక్సినేషన్ చేయిస్తే 90శాతం వ్యాధుల నుంచి పిల్లలను సంరక్షించుకోవచ్చని అన్నారు.

ప్రతి బుధవారం వ్యాక్సినేషన్ డే..

గ్రేటర్‌లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి బుధవారం చిన్నారులకు వ్యాక్సిన్లను ఉచితంగా పంపిణీ చేస్తారు. ప్రతి శనివారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు. నిలోఫర్ వంటి ప్రసూతి, చిన్నపిల్లల దవాఖానల్లో ప్రతిరోజు వ్యాక్సిన్లు, టీకాలను ఉచితంగా ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

వ్యాక్సిన్ల వివరాలు:

- అప్పుడే పుట్టిన పిల్లలకు బీసీజీ, ఓపీవీ (ఓరల్ పోలియో వ్యాక్సిన్)
- 6వారాల వయస్సులో-పెంటా-1(డీ,పీ,సీ, హెపటైటిస్-బి, హిబ్)ఓపీవీ, ఐపీవీ-1
- 10వారాల వయస్సులో-పెంటా-2, ఓపీవీ
- 14వారాల వయస్సులో-పెంటా-3,ఓపీవీ, ఐపీవీ-2
- 9నెలల వయస్సులో-మిజిల్స్, ఓపీవీ
- 18నెలల వయస్సులో-మిజిల్స్ బూస్టర్ డోస్, డీపీటీ, ఓపీవీ
- 5ఏండ్ల వయస్సులో డీపీటీ, ఓపీవీ
- 10ఏండ్ల వయస్సులో డీటీ

ఢిల్లీ హైకోర్టులో హోగర్స్‌కు ఊరట

సిటీబ్యూరో, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ప్రముఖ అంతర్జాతీయ ఐఓటీ కంపెనీ హోగర్ కంట్రోల్స్‌కు డిజైన్, స్మార్ట్ హోమ్ సొలుష్యన్ ట్రేడ్ మార్క్ కేసులో ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించింది. సంస్థ మాజీ డైరెక్టర్లు ట్రేడ్ మార్క్‌పై నమోదైన కేసుల్లో సంస్థకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ డైరెక్టర్లకు ట్రేడ్ మార్క్‌పై ఎలాంటి హక్కులు లేవని పేర్కొంది. సంస్థకు అనుకూలంగా ఇంజెక్షన్ ఆర్డర్ రావడం హోగర్ కంట్రోల్స్ మొత్తానికి గొప్ప విజయమని సీఈవో విష్ణురెడ్డి విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2022 అక్టోబర్‌లో వియత్నామీస్ కంపెనీ లూమీతో కలిసి మాజీ డైరెక్టర్లు సైబర్ దాడులకు పాల్పడ్డారు. అదేవిధంగా హోగర్ ట్రేడ్ మార్క్‌తో తప్పుదోవ పట్టించే కార్యకలాపాలు జరుగుతున్న నేపథ్యంలో.. తాజా ఆదేశాలు వినియోగదారుల విశ్వసనీయతను పెంచుకునేందుకు మరింత దోహదపడుతుందన్నారు. కాగా సైబర్ దాడుల కేసులో మాజీ డైరెక్టర్లు విజయ్‌కుమార్ ఆనందాసు, కరుణ్‌కుమార్ ఆనందాసు, మరో నలుగురు వ్యక్తులు గతంలోనే అరెస్టయ్యారు.

'పీఎం ఆవాస్ యోజనలో రాయితీ ఇవ్వండి'

నాంపల్లి కోర్టులు, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అందించే సబ్సిడీ రాయితీని వినియోగదారుడికి అందించాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను బెంగళూరు వినియోగదారుల కమిషన్-2 ఆదేశించింది. బెంగళూరుకు చెందిన గోవిందరాజుకు కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం ఆవాస్ యోజన కింద రూ.25లక్షల లోను మంజూరైంది. పథకంలో భాగంగా సబ్సిడీ పోను చెల్లించాల్సిన లోను డబ్బును వాయిదాల రూపంలో చెల్లిస్తుండగా.. బ్యాంకు అధికారులు కలగజేసుకొని మొత్తం డబ్బులు చెల్లించాల్సిందేనని నోటీసు జారీ చేసింది. దీంతో లబ్ధిదారుడు తనకు న్యాయం చేయాలని కోరుతూ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాడు. తన పాత ఇల్లును అమ్మి మొత్తం లోన్ డబ్బులను చెల్లించినప్పటికీ వడ్డీ రాయితీ వర్తింపజేయలేదని విన్నవించాడు. కమిషన్ సభ్యులు విజయ్‌కుమార్, ఎం.పవలే, బి.దేవరాజ్, వి.అనురాధ సమక్షంలో కేసును విచారించారు. లబ్ధిదారుడికి నోటీసులు జారీ చేయడం నిబంధనలను ఉల్లంఘించడమేనని, సబ్సిడీ వడ్డీ రాయితీని వర్తింపజేయాల్సిందేనని కమిషన్ పేర్కొన్నది. లబ్ధిదారుడిని ఇబ్బందులకు గురిచేసినందుకు రూ.5వేల నష్టపరిహారంతోపాటు ఫిర్యాదు ఖర్చులు రూ.2,500 కలిపి సబ్సిడీ రాయితీని చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

రసాయనాలతో వెల్లుల్లి పేస్ట్ తయారీ

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 9: రసాయనాలతో వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న వ్యక్తిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ పి.మధు తెలిపిన వివరాలు.. చార్మినార్ తలాబ్‌కట్టకు చెందిన మహ్మద్ అహ్మద్(34) మైలార్‌దేవ్‌పల్లిలోని సుబాన్‌కాలనీ ఫేస్-2లో పరిశ్రమను నడుపుతున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా పలు మార్కెట్ల నుంచి తక్కువ ధరకు పాడైన వెల్లుల్లిపాయల పొట్టు తెచ్చి.. దొడ్డుప్పు, పలు రసాయనాలు కలిపి బోర్ వాటర్‌తో అల్లం పేస్టు తయారు చేస్తున్నాడు. బేగం బజార్‌తోపాటు కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు హోల్‌సేల్‌గా సరఫరా చేస్తున్నాడు. పక్కా సమాచారంతో తనిఖీలు చేయగా కల్తీ వ్యవహారం బయటపడింది. రెండు మ్యానుఫ్యాక్చరింగ్ మిషన్లు, 10 టబ్బుల్లో కుళ్లిపోయిన అల్లం పెస్ట్, పాడైన వెల్లుల్లిపాయలు, టర్మరిక్ పౌడర్, దొడ్డుప్పు, అల్లం డబ్బాలపై అతికించడానికి ఉపయోగించే లెబుల్స్, వెయింగ్ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. మహ్మద్ అహ్మద్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిర్వాహకుడిపై కేసు నమోదు

రసాయనాలతో తయారు చేసిన అల్లం పేస్ట్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

భూగర్భ జల పరిశోధన

★రెడియానిక్ స్కానర్ ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి, నమ్మకంగా బోర్ పాయింట్ చూపబడును. G.విఠల్ రెడ్డి, హైదరాబాద్. సంప్ర: 9490079964, 8179113038. NT-313080

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

FINANCIAL SERVICES

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

TRAINING

★Acting Training Classes @ Film Nagar. Age: 16 years to 45 years. House wifes also can join. Film Nagar, Jubilee Hills, Hyderabad. Call: 9063634534. NT-3283021

TOURS & TRAVELS

★27/03 - 8 జ్యోతిర్లింగాలు, 4 ధ్వారకలు 13 రో॥; ★11/04 - కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో॥; ★29/04 - రామేశ్వరం - 22 యా॥, 10 రో॥; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య; ★11/05 - ఆదికైలాష్ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక యాత్రలకు సంప్ర॥ భాస్కరరావు, 9848486847. NT-311575

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

RENTAL-GUEST HOUSE

★Guest House / Function Hall at Shamshabad for Marriages / Birthday /Cinema Suitings / Serials & Other Events. 8328120057, 9542350159. NT-311851

PLOT FOR SALE

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ॥ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కే॥ 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గే॥ఆ॥డె॥ విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ దగ్గర జగదేవ్‌పూర్ రోడ్‌కు 0.4 Kmలో 30 గుంటల Land అమ్మకమునకు కలదు. 1 గుంటకి 3 లక్షల 50 వేలు. Ph: 8897542838. NT-319990

LAND FOR SALE / RENT

★3500 Sy. Commercial Land with 8000 Sft. RCC Building suitable for Hospitals, Petrol Bunks, Institutions, Function Halls. Facing (240 rft), Vemulawada Bypass Road at Sapthagiri Colony, Karimnagar is for Sale/Rent. Call: 9515372251. NT-53090

OPEN PLOTS FOR SALE @ MALKAPUR, SANGAREDDY

HMDA Approved Layout very Near to Mumbai Highway & IIT KANDI & TOSHIBA, very Low Price Plots. Bank Loan also available, avail exciting offers @ launching. Contact: 8143169336 7795905840

FLAT FOR SALE

★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE

★G+2 with Pent House in 75 Square yards, South Face House for Sale in Hayath Nagar at 45 Lakhs only. Ph: 7799777610. NT-319482

★Independent House for Sale at Hyderguda, Attapoor, G+1, 200 Sq.Yds., Shivanagar, Near PVNR Express Way Pillar No. 154. Contact: 9581649523. NT-319770

★Indp. House for Sale: 65 Sq.yds., RCC Rajendranagar, Opp. Registration Office. Price: 28 Lacs Nego. Call: 8919384621. NT-311551

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

jobs Apply Now!

★*Rupees9 Consultancy* Services into Finance, Chits (1 L to 1 Cr.) Insurance (Life, Health, General) Investments & Real Estate. Email: gns@rupee9.com Call: Srinivasa Sharma 040-24440129 / 7337440129. NT-319775

★అర్జెంట్‌గా కావలెను: అబిడ్స్, కింగ్ కోఠి మరియు బంజారా హిల్స్‌లోని ప్రముఖ హాస్పిటల్స్‌లో పనిచేయుటకు Female పేషెంట్ కేర్ అసిస్టెంట్లు మరియు హౌస్‌కీపింగ్ సిబ్బంది కావలెను. జీతం: Rs. 13,000/-+ESI/PF/GPA, 8 గంటలు డ్యూటీ/వీక్లీ ఆఫ్. 7673981961 / 9177853419. NT-96828

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

WANTED

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5. NT-327958-All

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311806-All

FIELD SUPPORT ENGINEERS

★Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్హంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

కోర్టు కేసులు

★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777. NT-311861-All

RENTAL PROPERTY

★High Rental Income Propety for Sale @ Khajaguda, Near Gachibowli, G+5, Monthly Rental: 8 Lakhs. Call for Details. AKS: 8099449545. NT-311863

RENTAL COMMERCIAL

★Lease/Rent Commercial Space 248 Sq.ft. Shutter. Office/Shop, 7,500/- per month at Maruthi Nagar, Kothapet, Satyanagar Bus Stop. Ph: 9866162435. NT-328304

GRANITE FOR SALE

★48/- Sq.ft.కి Export క్వాలిటీ గ్రానైట్ హైదరాబాద్‌కి అతి దగ్గరలో సొంత క్వారీ, ఫ్యాక్టరీ & లాజిస్టిక్స్ సౌకర్యాలతో. 9618341999. NT-311862

CHANGE OF NAME

★I, AMIT AMAR DIXIT, S/o. Amar Dixit, R/o. 2-1-319/2/B, P.No. 3 Part, Mamatha Nagar, Road No. 7D, Nagole, Uppal, Medchal-Malkajgiri-500 068, T.S. Changed My Name as "AMIT DIXIT", S/o. Amar Dixit. NT-328305

★I, PENDEM HEMALATHA, W/o. Pendem Goutham Kumar. Born on 14/05/1986, Residing at H-75, Madhura Nagar, SR Nagar, Hyderabad, have Changed My Name to BANDARI HEMALATHA vide affidavit Dated 09/03/2024 at Malkajgiri, Hyd. NT-53692

★I, ARVIND KUMAR AGARWAL, S/o. Kamal Kishore Agarwal, R/o. 2-4-52, Flat No. 213, Riddhis Elite, New Friends Colony, Upperpally, RR Dist., TS-500 030. Change My Name as "ARVIND AGARWAL". NT-328302

★I, ASHWINI AGARWAL D/o. Amarchand Agarwal, R/o. 6-1-68/3/1/30, Prestige Dream Vally, Opp. Pillar No. 306, Shivrampally, RR Dist., TS-500 052. Change My Name as "ASHWINI KEDIA", W/o. Ankit Kedia. NT-319776

★I, ANKITH KEDIA, S/o. Pramod Kumar, R/o. 6-1-68/3/1/30, Prestige Dream Vally, Opp. Pillar No. 306, Shivrampally, RR Dist., TS-500 052. Change My Name & Father Name as "ANKIT KEDIA", S/o. Pramod Kedia. NT-328251

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించిన పార్టీ... మా "నమస్తే తెలంగాణ" ఆఫీస్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (18% GST కలుపుకుని) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

మా ప్రకటనలు "నమస్తే తెలంగాణ" పైన పేర్కొన్న చిరునామాలో సంప్రదించగలరు. Call: 9848077857

సికింద్రాబాద్, ఏలేశ్వరాలనీ : 9182777202 | అమీర్‌పేట్, పెద్దపల్లి : 9182777126 | దిలీప్‌నగర్ : 9182777805
ఉప్పల్, ఆర్కాన్ : 9182777806 | బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
మల్కాజిగిరి, E.C.I.L. : 9182777125 | L.B.నగర్, కర్మన్‌ఘాట్ : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

శబ్దకాలుష్యంతో ఇబ్బందులు

- సుమోటోగా స్వీకరించిన హైకోర్టు డివిజన్ బెంచ్
- 14న కోర్టుకు హాజరుకావాలని ఫంక్షన్‌హాల్ యజమానులకు నోటీసులు

నాంపల్లి కోర్టులు, మార్చి 9 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అధిక శబ్దకాలుష్యంతో రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆర్మీ అధికారి సతీశ్ భరద్వాజ్ రాసిన ఉత్తరాన్ని తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ సుమోటోగా పరిగణించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం సమక్షంలో విచారణను ప్రారంభించింది. వివరాల్లోకి వెళితే.. పెండ్లిలు, శుభకార్యాలకు డీజే, ఆర్కెస్ట్రా ఏర్పాటు చేయడం వల్ల శబ్దకాలుష్యానికి దారితీస్తున్నదని ఆర్మీ అధికారి భరద్వాజ్ పేర్కొన్నారు. అదేవిధంగా పటాకులు పేల్చడం, రోడ్డుపైననే వాహనాలను పార్క్ చేయడం, బీరుసీసాలు, మందుబాటిళ్లు, తినుబండారాల కవర్లు, చెత్తను పరిసర ప్రాంతంలోనే చెల్లాచెదురుగా పడేసినా ఫంక్షన్ హాళ్ల యజమానులు పట్టించుకోవడం లేదని కోర్టుకు రాసిన లేఖలో పేర్కొన్నారు. తాడ్‌బండ్ ప్రాంతంలో ఇండ్ల మధ్యలోనే బంటియా, ఇంపీరియల్ గార్డెన్స్ ఉన్నాయని, అధికంగా జనావాసాలు ఉండడంతో కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని లేఖలో వివరించారు. కాగా శబ్ద కాలుష్య నివారణకు పోలీసు అధికారులు జీఓ నం.170, 2010ని అమలు చేయడంలేదా అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. గతంలో ఫంక్షన్‌హాళ్లకు రూ.10వేల జరిమానా విధించడం కూడా జరిగిందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. జరిమానాతో మార్పేమీ లేదని, యజమానులకు నోటీసులు జారీ చేయాలని బోయిన్‌పల్లి పోలీసులకు ఆదేశాలు జారీ చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. 14న ఫంక్షన్‌హాళ్ల యజమానులు కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది.

బాలికపై లైంగికదాడి.. నిందితుడిపై పోక్సోకేసు

జగద్గిరిగుట్ట, మార్చి 9: వివాహితను వంచించడమే కాకుండా ఆమె కూతురుపై లైగింకదాడికి పాల్పడిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదైంది. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాలు.. ఆల్విన్‌కాలనీకి చెందిన ఓ వివాహితకు ముగ్గురు సంతానం. నాలుగేండ్ల కింద భర్త నుంచి విడిపోయి వేరుగా ఉంటోంది. ఆమెకు మూడేండ్ల క్రితం చంద్రశేఖర్ అలియాస్ సిద్ధు అనే వ్యక్తి పరిచయమయ్యాడు. పనికల్పిస్తానని మాయమాటలు చెప్పి కూకట్‌పల్లిలో ఉంచి సహజీవనం చేశాడు. కొంతకాలంగా ఆల్విన్‌కాలనీలోని ఉంటున్న ఆమె ఓ ప్రైయివేటు కంపెనీలో పనిచేసుకుంటోంది. ఈ నేపథ్యంలో వివాహిత కూతురు (13) దసరా సెలవులు కావడంతో తల్లి వద్దకు వచ్చింది. బాలికను బెదిరించి నిందితుడు సిద్ధు పలుసార్లు లైంగికదాడికి పాల్పడ్డాడు. ముభావంగా ఉంటున్న బాధితురాలిని తల్లి ప్రశ్నించగా తనపై జరిగిన అఘాయిత్యాన్ని వెల్లడించింది. సంఘటనపై ప్రశ్నించగా.. అద్దెకుంటున్న చోటునుంచి ఖాళీ చేసి వెళ్లకుంటే తల్లీకూతుళ్లను చంపేస్తానని నిందితుడు బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో బాలిక తల్లి పోలీసులకు శనివారం ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శేఖర్ (ఫైల్)

ప్రేమపేరుతో మైనర్‌పై..

బడంగ్‌పేట, మార్చి 9: ప్రేమపేరుతో ఓ మైనర్‌పై లైంగిక దాడి చేసిన సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ కాశీవిశ్వనాథ్ కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గౌరారం గ్రామానికి చెందిన శేఖర్ (23) డీజే ఆపరేటర్. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ అంబేద్కర్‌నగర్‌లో ఉంటున్నాడు. శేఖర్‌కు భార్య ఇద్దరు పిల్లలు. అదే గ్రామానికి చెందిన బాలిక (17) ఎంఎల్ఆర్‌కాలనీలో